**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ఖండన** **తేది.27-02-2018**

# విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్ ఆద్వర్యంలో స్పీడ్‌బేకర్‌ను వేయించుట

ది.27.02.2018వ తేది మద్యహానం సుమారు 2 గంటల సమయంలో విజయవాడ కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాత ఫైర్‌స్టేషన్ సమీపంలో విజయవాడ వైపు నుండి గుంటూరు వైపు వెళ్ళు నానిస్టాబ్ బస్సు సర్వీస్ రోడ్డులో వెళ్ళుతుండగా ఫైర్‌స్టేషన్ సమీపంకు వచ్చు సరికి కృష్ణలంక వైపు నుండి కొత్తగా వేసిన ఫ్లైఓవర్ క్రింద నుంది ఇద్దరు వ్యక్తులు యాక్టీవా బండిపై వస్తూ బస్సును గమనించక పోవడం చేత బస్సు ప్రమాదం జరిగి బండి నడుపుతున్న వ్యక్తి చనిపోవడం జరిగింది వెనుక కుర్చున్న వ్యక్తికి చిన్న చిన్న గాయలు తగలడం వలన హాస్పటల్‌కు జాయిన్ చేయడం జరిగింది.

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ గారి పర్యవేక్షణలో ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి త్వరిత గతిన ఇలాంట ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా కాంక్రీట్ స్పీడ్ బ్రేకర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్.టి.సి సిబ్బందితో మాట్లాడి సర్వీస్ రోడ్డులో ఆర్.టి.సి బస్సులను నడుపరాదని వారికి తెలియచేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ట్రాఫిక్-3 ఏ.సి.పి శ్రీ రమేష్ గారు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మురళీ రామకృష్ణ గారు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --